APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 47   గుంటూరు, సోమవారం 27-10-2025   పేజిలు : 4   వెల. 2 /-







## తెలంగాణ యోధుడు.


### మన్‌కీ బాత్‌లో 'కొమురం భీం'ని కీర్తించిన ప్రధాని నరేంద్రమోదీ




**ఢిల్లీ: అక్టోబర్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి ఆదివారం దేశ ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించే మన్‌కీ బాత్ కార్యక్రమంలో తెలంగాణ వీరుడు 'కొమురం భీం'ను కీర్తించారు. 20వ శతాబ్దం తొలినాళ్లలో దేశ ప్రజలకు స్వాతంత్ర్యం సుదూరస్వప్నంగా ఉండేదన్న మోదీ.. ఆ కాలంలో బ్రిటీష్‌వారి దోపిడీని గుర్తు చేశారు. అప్పట్లో తెలంగాణ, హైదరాబాద్ ప్రజలపై దమనకాండ తీవ్రంగా ఉండేదన్న మోదీ.. ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై, బ్రిటీషర్ల అకృత్యాలపై 20 ఏళ్ల వయసులో కొమురం భీం ఉద్యమించాడని మోదీ చెప్పారు.నిజాం పోలీసు అధికారిని కొమురం భీం చంపడమే కాకుండా, అరెస్ట్ కాకుండా తప్పించుకోగలిగారని కీర్తించారు. అసంఖ్యాక ప్రజల హృదయాల్లో, ముఖ్యంగా ఆదివాసీల మనస్సుల్లో.. కొమురం భీం సుస్థిరస్థానం సంపాదించారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కొమురం భీం నుంచి యువత ఎంతో నేర్చుకోవాలని కూడా ప్రధాని మోదీ సూచించారు.

# మొంథా తుపాన్..

## అధికార యంత్రాంగం అప్రమత్తం: సీఎం చంద్రబాబు



**అమరావతి, అక్టోబర్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** మొంథా తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులందరూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసేలా సన్నద్ధం చేశామని చెప్పారు. జిల్లాలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచి.. ప్రత్యేక అధికారులను నియమించామని వివరించారు.విద్యుత్, తాగునీరు, రవాణా సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే వర్షం తీవ్రత, తుపాన్ ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు పంపడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి.. అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.
బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి మొంథా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. అలాగే బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. తుపాన్ కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు

2 లో

## రఘురామపై

### అనుచిత పోస్టులు.




**ఎన్టీఆర్ అక్టోబర్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :**వైసీపీ శ్రేణులు యథేచ్ఛగా రెచ్చిపోతున్నాయి. జగన్ హయాంలో సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి ప్రతిపక్షాల నేతలను ఇబ్బందులకు గురిచేశాయి. కూటమి ప్రభుత్వంలోనూ టీడీపీ నేతలపై వైసీపీ శ్రేణులు అభ్యంతరకరంగా పోస్టులు పెడుతున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, తెలుగుదేశం పార్టీ ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామ కృష్ణంరాజు పై సోషల్ మీడియాలో వైసీపీకి చెందిన యువకుడు అంబోజి వినయ్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అంబోజి వినయ్ జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. రఘురామపై అనుచిత వ్యాఖ్యల విషయం పోలీసుల దృష్టికి రావడంతో వెంటనే రంగంలోకి దిగారు. సదరు యువకుడిని పట్టుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. అంబోజి వినయ్ హైదరాబాద్‌లో ఉన్నట్లు పశ్చిమగోదావరి జిల్లా పోలీసులకి సమాచారం అందింది. వెంటనే సదరు యువకుడిని పోలీసులు హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. అంబోజి వినయ్‌ని పోలీసులు విచారణ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రాజకీయ నేతలని అభ్యంతరకరంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని పోలీసులు హెచ్చరించారు.

# మొంథా తుపాన్..

## జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు: హోం మంత్రి



**అమరావతి, అక్టోబర్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** మొంథా తుపాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని.. ఈ నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించాలని వివిధ జిల్లాల ఉన్నతాధికారులకు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఆదివారం అమరావతిలో అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లా కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఎస్పీలతో హోం మంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆమె కీలక సూచనలు చేశారు. 100 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలుల ప్రభావంతో చెట్లు, పోల్స్ పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడవచ్చు నన్నారు. ఆ క్రమంలో పునరుద్ధరణకు ముందుగానే ట్రాన్స్‌ఫార్మర్స్, పోల్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే జేసీబీలు, జనరేటర్స్ సైతం రెడీగా ఉంచాలన్నారు. అయితే వివిధ ప్రాంతాల్లోని భారీ హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. డెలివరీ తేదీ దగ్గరలో ఉన్న గర్భిణీల కుటుంబాలతో సైతం మాట్లాడుతూ ఉండాలని సూచించారు. వారికి మెడికల్ ఎమర్జెన్సీ కోసం అంబులెన్సులను సైతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇక కాకినాడ జిల్లాలోని 6 మండలాలపై ఈ తుపాన్ ప్రభావం

2 లో

## ఉండవల్లిలోని నివాసానికి చేరుకోనున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

**అమరావతి, అక్టోబర్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** విదేశీ పర్యటన ముగించుకుని సీఎం చంద్రబాబునాయుడితోపాటు మంత్రి నారా లోకేశ్ మరికాసేపట్లో ఉండవల్లిలోని తమ నివాసానికి చేరుకోనున్నారు. హైదరాబాద్ నుంచి విమానంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు వారిరువురు చేరుకోనున్నారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా ఉండవల్లిలోని నివాసానికి వారు చేరుకుంటారు. సీఎం చంద్రబాబు నాయుడు దుబాయ్ పర్యటన పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు చేరుకున్నారు. అలాగే నారా లోకేశ్ సైతం ఆస్ట్రేలియా పర్యటన ముగించుకుని ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నారు.మూడు రోజు పర్యటన కోసం సీఎం చంద్రబాబు



నాయుడు దుబాయ్, సౌదీ అరేబియా, యూఏఈలో పర్యటించిన సంగతి తెలిసిందే. అలాగే రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వారం రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటించారు. ఈ విదేశీ పర్యటనల్లో భాగంగా వారిరువురు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలను ఆ యా దేశాల్లోని ఉన్నతాధికారులు, పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల సీఈఓలతో సమావేశమై వివరించారు.
అలాగే నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఆ యా దేశాల్లోని పారిశ్రామిక వేత్తలు, సీఈఓలు, ఉన్నతాధికారులను ఆహ్వానించారు.

విశాఖపట్నం వేదికగా జరగనున్న ఈ భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాల నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. అందుకోసం ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి.
మరోవైపు ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు దావోస్, సింగపూర్‌లో పర్యటించారు. అలాగే మంత్రి నారాయణ సైతం దక్షిణ కోరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ యా దేశాలకు చెందిన ఉన్నతాధికారులతోపాటు వివిధ కంపెనీల సీఈఓలతో వారు సమావేశమయ్యారు. విశాఖలో జరగనున్న ఈ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ఆ యా దేశాల ప్రముఖులను ఆహ్వానించిన సంగతి తెలిసిందే.

# వి.కావేరి ట్రావెల్స్‌పై కేసు నమోదు



**కర్నూలు: అక్టోబర్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేశారు. డ్రైవర్‌తో పాటు యజమానిపై రెండు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఏ-1గా

2 లో

# పవన్‌ను.. కలవాలనుంది,

**అక్టోబర్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** పశ్చిమగోదావరి: భీమవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హాట్ కామెంట్స్ చేశారు. భీమవరం నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా పేకాటలో చర్చనీయాంశం అయ్యిందన్న గ్రంధి.. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందించడం హర్షనీయమన్నారు. 'పవన్ కళ్యాణ్.. మిమ్మల్ని కలిసి అన్నీ చెప్పాలని ఉంది. నాకు అపాయింట్మెంట్ ఇస్తారో లేదో తెలియదు' అని గ్రంధి శ్రీనివాస్ ఇవాళ(ఆదివారం) భీమవరంలో మీడియా ముఖంగా కోరారు. 2019 ఎన్నికల్లో గ్రంధి శ్రీనివాస్ వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి జనసేనాని పవన్ కళ్యాణ్ పై విజయం సాధించిన సంగతి తెలిసిందే.ఇక, భీమవరంలో జరుగుతున్న పలు అంశాలపైనా గ్రంధి స్పందించారు. 14 నెలలుగా క్లబ్ నుంచి డబ్బు వసూలు చేస్తున్న వాళ్లు.. రెండు నెలలుగా ఆదాయం రాకపోవడంతో పోలీసు అధికారిని టార్గెట్ చేశారని చెప్పారు. సదరు పోలీస్ అధికారి మీద పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయడం చాలా దారుణమని గ్రంధి

2 లో



# మొంథా తుపాన్..

జిల్లాలకు ప్రత్యేక అధికారులను ఇప్పటికే ప్రభుత్వం నియమించింది.
ఇక అక్టోబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులను రద్దు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తుపాన్ కారణంగా ఎవరికి ఎటువంటి సమస్య ఎదురైనా.. సహాయం కోసం కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. మూడు రోజుల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తీర ప్రాంత ప్రజలను ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.
కార్తీక మాసం.. సముద్ర స్నానం..కార్తీక మాసం నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో సముద్ర స్నానాలు ఆచరిస్తారు. ఈ తుపాన్ ప్రభావం కారణంగా.. సముద్రంలో అలల తీవ్రత అధికంగా ఉంటుంది. దాంతో ప్రమాదం పొంచి ఉందని.. సముద్ర స్నానాలు చేయవద్దని ప్రజలకు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# పవన్‌ను.. కలవాలనుంది,

వ్యాఖానించారు. పోలీసు అధికారి పేకాట ఎప్పుడు ఆపాడో.. అప్పుడు వాళ్లకు వ్యతిరేకం అయ్యాడని గ్రంధి చెప్పుకొచ్చారు.
'కొత్త ప్రభుత్వం వచ్చి 16 నెలలు అయ్యింది. పోలీసులు రెండు నెలలుగా పేకాట క్లబ్ లు ఆపేశారు. 14 నెలలుగా భీమవరం క్లబ్ లలో పేకాట జరిగింది. ప్రజాప్రతినిధి, అధికార కూటమికి చెందిన వ్యక్తి ప్రతి క్లబ్ నుంచి రూ.10 లక్షలు తీసుకుంటున్నాడని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక్కో బ్రాందీ షాపు నుంచి నెలకు రూ.4.5 లక్షలు తీసుకుంటున్నారని అనుకుంటున్నారు' అని గ్రంధి వెల్లడించారు.
డీఎస్పీ జయసూర్య విషయంలో రఘురామకృష్ణరాజు చెప్పింది కరెక్ట్ అని గ్రంధి అన్నారు. అసలు దొంగ ఎవరనేది తెలుసుకోవడానికి పవన్ కళ్యాణ్ కు ఒక్క నిముషం కూడా పట్టదన్న గ్రంధి.. పేకాట విషయంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాని తెలిపారు.

# జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు: హోం మంత్రి

అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఈ జిల్లాలో అత్యధిక రిలీఫ్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించా రు. రోడ్డు బ్లాక్ అయితే డైవర్షన్స్‌కు ముందే మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు.
జిల్లా, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లు ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లోని వారికి పరిశుభ్రమైన ఆహారం అందిం చాలన్నారు. నిత్యవసర వస్తువు లు, మెడిసిన్, శానిటేషన్ మెటీరియల్ తదితర వస్తువులు రిలీఫ్ కేంద్రాల్లో ఉండే వారికి అందుబాటులో ఉంచాలని చెప్పారు. అవసరం అయితే వారిని తరలింపునకు ట్రాక్టర్, జేసీబీ, బస్సు, ఇతర వాహనాలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంత గ్రామాల వారిని ముందుగానే ఒప్పించి రిలీఫ్ కేంద్రాలకు తరలించాలని అధికారులకు హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# వి.కావేరి ట్రావెల్స్‌పై కేసు నమోదు

డ్రైవర్, ఏ–2గా ట్రావెల్స్ యజమానిపై కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. రమేష్ అనే ప్రయాణికుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. బస్సు డ్రైవర్, ట్రావెల్స్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే.. ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారని రమేష్ ఆరోపిస్తున్నారు.
హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వి.కావేరి ట్రావెల్స్ బస్సు శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఓ బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అవి అంతకంతకూ పెరిగి బస్సు మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో బస్సులోనే 19 మంది ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. మరికొందరు మంటలను చూసిన వెంటనే అద్దాలను పగులగొట్టి బయటకు దూకి ప్రాణాలను దక్కించుకున్నారు. బైకు బస్సు కిందకు వెళ్లి డీజిల్ ట్యాంక్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తాం... కంబాల



**గోకవరం అక్టోబర్ 26: క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** భారత్ ప్రధాని నరేంద్ర మోడీ రేడియో ద్వారా ప్రజలకు ప్రసంగించే మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తామని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కలిసి టీవీలో ప్రత్యక్షంగా వీక్షించారు. నరేంద్ర మోడీ 127 ఎపిసోడ్ ద్వారా పలు అంశాలను హిందీలో ప్రశాంగించారు. వాటిని కంబాల శ్రీనివాసరావు తెలుగులో నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల నాలుగో ఆదివారం నరేంద్ర మోడీ నిర్వహించే మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని అన్నారు. అలాగే కంబాల శ్రీనివాసరావు పిలుపు మేరకు మండలంలోని ప్రతి బూత్ లో మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించారు.

# శ్రీ కనక దుర్గమ్మవారి అన్నసమారాధనకు కంబాల 4 లక్షల 6 వేలు రూపాయలు విరాళం

**గోకవరం అక్టోబర్ 26:** గోకవరం దేవిచౌక్ శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, ఇటీవల నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమం నిమిత్తం ఆదివారం కమిటీ సభ్యులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు 4 లక్షల 6 వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవిచౌక్ కనకదుర్గమ్మ నూతన రథం తయారీకి 50 లక్షలు రూపాయలు ఆలయం వద్ద ఇటీవలే నిర్వహించిన నవరాత్రి మహోత్సవాల లైటింగ్ కు 10 లక్షలు, అలాగే హోమాలు, పూజలకు ఐదు లక్షల రూపాయలు, ఎల్ఈడీ స్క్రీన్లు లకు ఆరు లక్షలు, బహుమతులకు రెండు లక్షలు రూపాయలు, దాదాపు కనక దుర్గమ్మవారికి 80 లక్షలు రూపాయలు వరకు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నవరాత్రి మహోత్సవలు పురస్కరించుకొని నిర్వహించిన అన్న సమారాధనలో లోటు పాట్లు ఏమైనా ఉంటే తాను బరిస్తానని ప్రకటించానని, దీనిలో భాగంగా 4 లక్షల 6 వేలు రూపాయలు లోటు వచ్చిందని కమిటీ సభ్యులు తెలపగా 2లక్షల యాభై వేలు నగదు, లక్ష యాభై ఆరు వేలు రూపాయలు చెక్ మొత్తం 4 లక్షల 6 వేలు



రూపాయలు విరాళం అందజేయడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# రహదారికి నిధులు తీసుకురావటంలోఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారి కృషి మరువలేనిది బ్రహ్మయ్య





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** అమరావతి బెల్లంకొండ ఆర్, అండ్, బి రోడ్డు మార్గానికి 25 కోట్లు నిధులు తీసుకురావటంలో పెదకూరపాడు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు ప్రవీణ్ గారి కృషి మరవలేనిదని పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య ఆదివారం అన్నారు . ఈ సందర్భంగా పెదకూరపాడు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు . ముందు నుంచి ఆయన నియోజకవర్గంలో రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టారని తద్వారా నియోజకవర్గం అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందని నమ్మారని తెలిపారు . ఎమ్మెల్యే అడగగానే నిధులు మంజూరు చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు మండల పార్టీ తరఫున బ్రహ్మయ్య తెలియజేశారు . బెల్లంకొండ అమరావతి రోడ్డు మార్గానికి 25 కోట్లు నిధులు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు . జిల్లా పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ మాట్లాడుతూ ఏదైనా ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ముందు రోడ్లు సక్రమంగా ఉండాలని తద్వారా అభివృద్ధి చూడగలమని తెలిపారు గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణాలలో పూర్తిగా వైఫల్యం చెందిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, అన్ని వర్గాలకు దగ్గర అయిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లమూడి, అప్పారావు, గల్లా బాబురావు, బెల్లంకొండ గోపాలరావు, మద్దినేని సత్యనారాయణ, భాష్యం ఆంజనేయులు, చెన్నుపాటి బుల్లిబాబు, మేదరమెట్ల సౌమిత్ చౌదరి, వడ్లమూడి చిన్న, కొండవీటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# జెస్టిస్ గవాయి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** జస్టిస్ బి.ర్ గవాయిపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి పల్నాడు జిల్లా ఇంఛార్జి డి. రామకృష్ణ మాదిగ
భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని,ఈ దాడి వెనుక ఉన్న శక్తులను, వ్యక్తులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునారావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని, మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవంబరు 1 వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలని రామకృష్ణ మాదిగ తెలియజేశారు ఈ కార్యక్రమంలో యం.ఇ.ఎఫ్.జాతీయ నాయకులు దాసరి నాగయ్య, మాస్టారు,ఎం.ఎన్.పి.జిల్లా కోశాధికారి కంచర్ల జాన్ బాబు, మాదిగ,ఎం.ఎస్.పి.నియోజకవర్గ అధ్యక్షులు వేమవరపు జీవన్, మాదిగ అన్ని మండలాల నాయకులు వెంకటస్వామి .అచ్చయ్య,కృపారావు,కిరణ్, కార్యకర్తలు దయాకర్, నాగరాజు, అశోక్, బాబురావు, శ్రీను, రాజు, సురేష్ పాల్గొన్నారు.

# ప్రజా కార్యక్రమాలలో జూనియర్ కోడెల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ఎంత బిజీ ఉన్నా తప్పకుండా ప్రజా కార్యక్రమాలకి హాజరవుతున్నారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం ఆదివారం నరసరావుపేట నియోజకవర్గం భవన నారాయణస్వామి టెంపుల్ లో కొత్తూరి హనుమంతరావు మనవడు 'మహాన్ష్' కేశఖండన– కర్ణ వేదన (పుట్టి వెంట్రుకలు) కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# కొమ్మలపాటి వివాహాలకు హాజరైతే సందడే





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ధర్మదాత, ప్రజా నాయకుడు, నిత్యం జనంలో ఉండే నేత, ఆకలంటే పార్టీలకతీతంగా , కులమతాలకు అతీతంగా, కడుపు నింపే మానవతమూర్తి. పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఏ కార్యక్రమానికి హాజరైన సందడి వాతావరణం నెలకొంటుంది. ఆదివారం గుంటూరు నగరంలో బండ్లమూడి గార్డెన్స్ నందు ఆంధ్రప్రదేశ్ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్%d% కల్చరల్ చైర్మన్ మంజులా రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులకు తన ఆశీర్వాదాలు, దీవెనలు అందించారు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## సముద్ర తీర ప్రాంతంలో అప్రమత్త చర్యలు - ప్రజల భద్రతపై పకడ్బందీ ఏర్పాట్లు








**వేటపాలెం క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం** బాపట్ల జిల్లా, వేటపాలెం:
జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్ గారి ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర రావు గారి మార్గదర్శకత్వంలో ఈరోజు వేటపాలెం నుండి వాడరేవు వరకు సముద్ర తీరప్రాంతంలో విస్తృత భద్రతా చర్యలు చేపట్టబడ్డాయి.
తీర ప్రాంతానికి విహారయాత్రకు వచ్చే ప్రజలు సముద్ర జలాల్లోకి ప్రవేశించకుండా పోలీసులు పకడ్బందీగా నియంత్రణ చర్యలు అమలు చేశారు. బందోబస్తు నిమిత్తం పోలీస్ శాఖ, చల్లారెడ్డి పాలెం పంచాయతీ అధికారులు, హెల్త్ శాఖ, మరియు రెవిన్యూ శాఖ సంయుక్తంగా పర్యవేక్షణ నిర్వహించారు.
ఈ కార్యక్రమంపై చీరాల డీఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్, మరియు వేటపాలెం ఎస్సైలు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేసి, తీరప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రజల భద్రత కోసం అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడం స్థానికులు అభినందించారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ గోపిరెడ్డి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** నరసరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్ లో గల నవయువ కన్వెన్షన్ లో గువ్వల వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , మరియు వైఎస్ఆర్సిపి నాయకులు ఉప్పలపాడు గ్రామం నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా మల్లి జన్మదిన వేడుకలు పాల్గొన్న కొమ్మలపాటి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం** పార్టీ సీనియర్ యువ నాయకులు అందరివాడు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు (మల్లి) జన్మదిన వేడుకలు ఆదివారం సత్తనపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు . ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా శివ నాగమల్లేశ్వరరావుకు బర్తడే శుభాకాంక్షలు శ్రీధర్ తెలియజేశారు. శ్రీధర్ మాట్లాడుతూ శివ నాగమల్లేశ్వరరావు సేవలు తెలుగుదేశం పార్టీకి అవసరమని , ఎప్పుడు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ముందుండి ఉమ్మడి జిల్లా కార్యక్రమాలలో పాల్గొంటారని అన్నారు . సత్తనపల్లి సీనియర్ నాయకులు దరువురి నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరితో మంచిగా ఉండటం తన నైజం అని తెలిపారు . అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య శివ నాగమల్లేశ్వరరావు భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు . నియోజకవర్గ నలుమూలల నుండి నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై శివ నాగమల్లేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు .

## కొమ్మలపాటికి ఎమ్మెల్సీఎప్పుడు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా (స్పెషల్ కరస్పాండెంట్) :** ఆంధ్ర రాష్ట్ర ప్రజలలో ధర్మదాత ముద్ర సంపాదించుకున్నారు పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్. ఆయన ఎలక్షన్ కి వచ్చిన నాటి నుండే అనేక ఆర్థిక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద, మధ్య, ఉన్నతి తరగతి ప్రజలలో మానవతమూర్తిగా పేరు సంపాదించుకున్నారు. పార్టీలకతీతంగా అందరికీ అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ శ్రీధర్ అంటే ఆయనకేమీ నెంబర్ వన్ అని అన్ని వర్గాల చేత అనిపించుకున్న మానవత్వం ఉన్న నేత కొమ్మలపాటి. గత ఎలక్షన్ లో తెలుగుదేశం పార్టీ యువతకి ప్రాధాన్యత కల్పించాలని చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతం పలికారు కొమ్మలపాటి. పార్టీ అధిష్టానికి కట్టుబడి కొమ్మాలపాటి శ్రీధర్ అందుకే పెదకూరపాడు నియోజకవర్గం నుండి పోటీ విరమించుకున్నారు. పెదకూరపాడు నియోజకవర్గానికి ఎలక్షన్ ప్రచార నిమిత్తం చంద్రబాబు వచ్చినప్పుడు శ్రీధర్ కి ఎమ్మెల్సీ ఇస్తానని నియోజకవర్గ ప్రజల సాక్షిగా ప్రమాణం చేశారు. అనంతరం కూటమితో జతకట్టిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక పల్నాడు జిల్లా అధ్యక్షులు మాత్రమే ఇచ్చి ఏ పదవి లేకుండా కొమ్మలపాటిని పార్టీ ఆదరించలేకపోయింది. ఆనాడు చంద్రబాబు ప్రమాణం చేసిన ఎమ్మెల్సీగా మొదట విడతలో రిజర్వేషన్ ప్రతిపాదికంటూ కొమ్మాలపాటికి ఇవ్వకుండా ప్రక్కన పెట్టారు . పార్టీ 15 నెలలు సంవత్సర పాలన గడుస్తున్న కొమ్మలపాటికి ఇంకా ఏ పదవి ఇవ్వకపోవడం ఆయన అభిమాన నాయకులను, కార్యకర్తలను, అభిమానులను, ఆయన ద్వారా లబ్ధి పొందిన ప్రజలను, గుక్క తిప్పుకోనివ్వక ఉక్కిరి బిక్కిరి చేస్తుంది తెలుగుదేశం పార్టీ . ఇది కొమ్మాలపాటి అభిమానులకు నచ్చట్లేదు ఇకనైనా రాష్ట్రస్థాయి ప్రాధాన్యత గల పదవిని కొమ్మలపాటికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రకటించాలని ఉమ్మడి గుంటూరు జిల్లాల ప్రజలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు . మరోపక్క కొమ్మాలపాటి శ్రీధర్ పల్నాడు జిల్లాలో నిత్యం ప్రజలతోనే ఉంటూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తున్నారు .

## మొంథా తుపాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ :



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** మొంథా తుపాను తీవ్రస్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదివారం సూచించారు. నియోజకవర్గ ర్గంలోని రెవెన్యూ, ఆర్ డబ్ల్యూఎస్, ఇరి గేషన్, వ్యవసాయ అధికారులతో చరవాణి ద్వారా సమీక్ష నిర్వహించారు.ప్రమాదాలను ముందస్తుగా అంచనా వేసి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలన్నారు.అధికారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు.తుఫాన్ ప్రభావం తగ్గే వరకు స్థానిక నాయకుల సహకారంతో సహాయ కార్యక్రమాలను చేపట్టాలన్నారు.లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు.





**క్రైమ్ కౌంటర్ పల్నాడు జిల్లా బ్యూరో ఎం రవి** పల్నాడు జిల్లాలో వాతావరణ శాఖ 'మొంథా తుఫాన్' హెచ్చరికల కారణంగా జిల్లాలో ఈ నెల 27వ తేదీన నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (%ూ+=ూ%) కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రజలు గమనించాల్సిందిగా కోరారు.

# గుండె, స్ట్రోక్ పై అవగాహన ర్యాలీ పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జివి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వరల్డ్ హార్ట్ డే మరియు బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండల కేంద్రంలో ఆదివారం శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో,ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన ర్యాలీలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు పాల్గొన్నారు. బొల్లాపల్లి మండల కేంద్రంలోని లిప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో చీఫ్ విప్ , డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు హాస్పిటల్ వైద్యులు,నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. గుండె జబ్బులు మరియు బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు, నివారణ చర్యలను వివరిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు ర్యాలీ అనంతరం, జివి మాట్లాడుతూ... ఆధునిక జీవనశైలి కారణంగా పెరిగిపోతున్న గుండె మరియు మెదడు సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

# నాగమల్లేశ్వరరావు జన్మదిన వేడుకలులో పెదకూరపాడు బుజ్జి



**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ఉమ్మడి గుంటూరు జిల్లాల తెదేపా సీనియర్ నాయకులు పెదకూరపాడు గ్రామానికి చెందిన ఎన్. వి. వి వరప్రసాద్ (బుజ్జి) సత్తనపల్లి నియోజకవర్గ సీనియర్ యువ నాయకులు మన్యం శివనామగమల్లేశ్వరరావు జన్మదిన వేడుకల్లో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ నాగమల్లేశ్వరరావుకు బర్త్డే విషెస్ తెలిపారు. మల్లేశ్వరరావు పార్టీలో ఎదగాలని ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని బుజ్జి కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సురక్ష' యాప్‌పై అవగాహన కార్యక్రమం లో ప్రభుత్వ చీఫ్ విప్ జివి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:**వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండల కేంద్రంలో అక్రమ, కల్తీ మద్యం వినియోగాన్ని అరికట్టేందుకు, ప్రజా భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో 'ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్'పై అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు గారు పాల్గొన్నారు. బొల్లాపల్లి గ్రామంలో వైన్ షాప్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. చీఫ్ విప్ జీవీ గారు మాట్లాడుతూ, ప్రతి మద్యం సీసాపై ఉండే క్యూఆర్ కోడ్‌ను వినియోగదారులు తప్పనిసరిగా 'ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్'లో స్కాన్ చేసి, మద్యం నాణ్యతను తనిఖీ చేసుకోవాలని కోరారు. తద్వారా కల్తీ మద్యాన్ని గుర్తించడం, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. కల్తీ మద్యం గురించి వినిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ లిమక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**క్రైమ్ కౌంటర్ పల్నాడు జిల్లా బ్యూరో యం. రవి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారి కుమారుడు జూలకంటి గౌతమ్ రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమమునకు సోమవారం వెల్దుర్తి గ్రామమునకు కు విచ్చేయుచున్న సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి,ట్రైల్ రన్ నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ బి.కృష్ణారావు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాలోని వెల్దుర్తి గ్రామమునకు రిసెప్షన్ కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ %దీ%.కృష్ణారావు ఐపీఎస్ గారు హెలిపాడ్ గ్రౌండ్ ను,రిసెప్షన్ జరుగు స్థలం,భోజన ఏర్పాట్ల స్థలం దగ్గర ఏర్పాట్లను సందర్శించి ట్రైల్ రన్ నిర్వహించడం జరిగింది. నేడు జరగబోయే కార్యక్రమానికి సంబంధించి ఏఎస్ఎల్ నిర్వహించారు.

బందోబస్తుకు సంబంధించి మాచర్ల లోని మానుకొండ కళ్యాణ మండపం నందు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా %జవీ% గారి కార్యక్రమం నందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని శ్రీ ఎస్పీ గారు పోలీసు అధికారులకు,సిబ్బందికి ఆదేశించారు.

ముఖ్యమంత్రి గారి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు, సీఎం గారి



పర్యటన నిమిత్తం పూర్తిస్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శ్రీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు గారి కార్యక్రమం మరియు బందోబస్తు నిర్వహణ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని డ్రోన్ లు మరియు కెమెరాల సహాయం తో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడ్మిన్ ఎస్పీ %జీ.ఎ%.సంతోష్ గారు,

ఏ.ఆర్ అదనపు ఎస్పీ సత్తి రాజు గారు,క్రైమ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి గారు, గురజాల ఇన్చార్జి డిఎస్పి వెంకట రమణ గారు, ఎస్బి సిఐ – 1 %దీ%. సురేష్ బాబు గారు, ఇతర డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి.




**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:**

నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సౌజన్యంతో, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు గారు లాంఛనంగా ప్రారంభించారు జివి మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరం.ఈ శిబిరం ద్వారా ప్రజలు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుని, అవసరమైన చికిత్సలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు వైద్య బృందం, నాయకులు, పాల్గొన్నారు.

# అందాల జలపాతం.. అభివృద్ధి శూన్యం

కొయ్యూరు, అక్టోబరు 26 ప్రకృతి అందాల నడుమ మనోహరంగా ఉండే గాదిగుమ్మి జలపాతం అభివృద్ధికి మాత్రం ఆమడదూరంలో ఉంది. కార్తీక మాసంలో పర్యాటకులతో కిటకిటలాడే జలపాతం పరిసరాలు ప్రస్తుతం అధ్వానంగా మారాయి. గత రెండేళ్లుగా ఈ ప్రాంతం అభివృద్ధికి చర్యలు చేపట్టకపోవడంతో పాటు రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో పర్యాటకులు ప్రమాదాలకు గురవుతున్నారు.

కృష్ణాదేవిపేట– శరభన్నపాలెం మార్గంలో వలసం పేట సమీపంలోని గిరిజా సమేత తాండవేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి నుంచి సుమారు కిలోమీటరు వెళితే ఈ సుందర జలపాతం వస్తుంది. ఈ జలపాతం నీరే తాండవ రిజర్వాయర్‌లోకి వెళుతుంది. కార్తీక మాసం వచ్చిందంటే ఇక్కడికి రావడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతుంటారు. అయితే ఇక్కడ సరైన రక్షణ చర్యలు తీసుకోకపోవడం వలన జలపాతంలో స్నానం చేస్తూ కొందరు పర్యాటకులు మృతి చెందారు. రెండేళ్ల క్రితం వరకు సుమారు 42 మంది పర్యాటకులు ఇక్కడ మృతి చెందారు. ఈ జలపాతం దిగువన రెండు బండరాళ్లు ఉన్నాయి. ప్రమాదవశాత్తూ జారిపడితే ఈ రాళ్ల మధ్యలో చిక్కుకుని మృతి చెందుతున్నారు. వాస్తవానికి దశాబ్దం క్రితం అప్పటి ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం అధికారులు రక్షణ చర్యలు చేపట్టినప్పటికి కొన్ని కారణాల వలన పనులు నిలిచిపోయాయి. అప్పటి నుంచి ఈ పనులకు కదలిక లేదు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు రెవెన్యూ, పోలీస్ అధికారులు హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదు. అలాగే పర్యాటకులు సేదతీరేందుకు నిర్మించిన హట్‌లు(షెడ్లు) నిర్వహణ లేక అధ్వానంగా తయారయ్యాయి. ఇప్పటికైనా ఈ జలపాతం అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.



# నేడు పల్నాడు జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటుస్కూళ్లకు సెలవు



**క్రైమ్ కౌంటర్పల్నాడు జిల్లా బ్యూరో ఎం రవి** నేడు పల్నాడు జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు,అంగన్‌వాడీ పాఠశాలలు,కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు.మోంత తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 27 తేదీ సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పర్యాటకుల సందడి

పాడేరు, అక్టోబరు 26 ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో ఏజెన్సీలో పర్యాటకుల సందడి నెలకొంది. ఆదివారం మన్యంలోని సందర్శనీయ ప్రదేశాలు సందర్శకులతో కోలాహలంగా ఉన్నాయి. అనంతగిరి మండలం బొర్రా గుహలు మొదలుకుని చింతపల్లి మండలం లంబసింగి వరకు సందర్శకుల రద్దీ కనిపించింది. అనంతగిరి మండలం బొర్రా గుహలు, అరకులోయలో గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్, గాలికొండ వ్యూపాయింట్, డుంబ్రిగుడ మండలంలోని చాపరాయి జలవిహారి, పాడేరు మండలంలో మోదాపల్లి కాఫీ తోటలు, జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతం, తదితర ప్రాంతాల్లో పర్యాటకుల తాకిడి కనిపించింది.

లంబసింగిలో...

చింతపల్లి: ఆంధ్ర కశ్మీర్ లంబసింగిలో పర్యాటకులు సందడి చేశారు. పర్యాటక సీజన్ ప్రారంభం కావడంతో ఆదివారం లంబసింగికి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కొంతమంది పర్యాటకులు ముందు రోజే లంబసింగి వచ్చి బస చేయగా, మెజారిటీ పర్యాటకులు వ్యక్తిగత, ప్రైవేటు వాహనాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉదయం ఐదు గంటలకు లంబసింగి చేరుకున్నారు. చెరువులవేనం వ్యూపాయింట్, లంబసింగి జంక్షన్‌లో పర్యాటకులు మంచు అందాలను తిలకించి ఎంజాయ్ చేశారు. ఉదయం 11 గంటల వరకు చెరువులవేనం వ్యూపాయింట్ రద్దీగా కనిపించింది. అలాగే తాజంగి జలాశయం వద్ద పర్యాటకులు సాహస క్రీడల్లో పాల్గొనేందుకు పోటీ పడ్డారు. వాతావరణం సహకరించడంతో పర్యాటకులు సాయంత్రం వరకు లంబసింగి పరిసర ప్రాంతాల్లో సందడి చేశారు. యర్రవరం జలపాతాన్ని సైతం పర్యాటకులు అధిక సంఖ్యలో సందర్శించారు.

అరకులోయలో...

అరకులోయ: స్థానిక పద్మాపురం గార్డెన్, గిరిజన మ్యూజియంతో మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్‌ను పర్యాటకులు సందర్శించారు. అలాగే సుంకరమెట్ట ఉడెన్ బ్రిడ్జి, గాలికొండ వ్యూపాయింట్ వద్ద సందడి చేశారు.

జలవిహారిలో..

డుంబ్రిగుడ : మండలంలోని పర్యాటక ప్రాంతాలు చాపరాయి జల విహారి, అరకు పైనరీ, కొల్లాపుట్టు జలతరంగిణి అందాలను తిలకించేందుకు మైదాన ప్రాంతం నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. చాపరాయి జలవిహారి వద్ద స్నానాలు చేసి సందడి చేశారు. అరకు పైనరీలో ఎత్తైన చెట్ల మధ్య పూలవనంలో సెల్ఫీలు దిగి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.